మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

మే, 2026 సంపుటి 15 , సంచిక 12 www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

THE TRILIGHT BEYOND EXPERIENCE

THE TRILIGHT Rise With 9 NEOPOLIS




WE HAVE CHANGED
THE GAME
THE TRILIGHT
Rise With 9
@NEOPOLIS
RERA NO. - P02400009942
The Height of Luxury
Crosses
the Atlantic
The USA Premiere April & May
3303-5777 SQFT
Starting From ₹3.92 CR
www.risewith9.com
9998996997

MAY 1ST INTERNATIONAL LABOUR DAY

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

Happy Mother's Day

మే, 2026 సంపుటి 15, సంచిక 12

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




బెంగాల్ సీఎంగా సువేందు ప్రమాణం... ప్రధానితో సహా ప్రముఖుల హాజరు 4వ పేజీలో...




గ్లోబల్ టెక్ హబ్‌గా విశాఖ 10వ పేజీలో...



ఘనంగా డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం(TAGDV) ఉగాది వేడుకలు 12వ పేజీలో...



తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం 6వ పేజీలో...




తెలుగు కళా సమితి (TFAS) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాలు 13వ పేజీలో...



వివాహ బంధంలోకి హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా..బాయ్‌ఫ్రెండ్ అర్ష్ ఔలఖ్‌తో పెళ్లి 16 వ పేజీలో...



ఘనంగా కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కావ్య రెడ్డిల వివాహం 9వ పేజీలో...




# బెంగాల్ సీఎంగా సువేందు ప్రమాణం... ప్రధానితో సహా ప్రముఖుల హాజరు

పశ్చిమబెంగాల్‌లో పరిపాలనా శకానికి నాందిపలుకుతూ ప్రధాని మోదీ సమక్షంలో రాష్ట్ర అగ్రనేత సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. తద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తొలి బీజేపీ నాయకునిగా సువేందు చరిత్ర సృష్టించారు. ప్రధాని, కేంద్ర మంత్రులు, పలువురు బీజేపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్‌డీఏ కూటమి పార్టీల అగ్రనేతల సమక్షంలో అత్యంత అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. గవర్నర్ ఆర్‌ఎన్ రవి అధికారి చేత ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. బెంగాల్ 9వ ముఖ్యమంత్రిగా, రాష్ట్రంలో భాజపా తొలి సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఉప్పొంగిపోయిన ప్రధాని తమకు అపూర్వ విజయాన్ని అందించిన బెంగాల్ ఓటర్లకు మోకాళ్లపై ఒంగి నేలకు తల ఆన్చి నమస్కారంచేశారు. ఈ సందర్భంగా బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లోని ప్రమాణస్వీకార ప్రాంగణం జైశ్రీరాం, భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగిపోయింది. భవానీపూర్‌లో



మమతా బెనర్జీని మట్టికరిపించి, నందిగ్రామ్‌లో విజయాన్ని సాధించిన సువేందుకు ప్రధాని ప్రమాణ స్వీకారం తర్వాత శుభాకాంక్షలు తెలిపారు. సువేందు తర్వాత సీనియర్ బీజేపీ నేత దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తనీయ, క్షుదిరాం టుడు, నితీశ్ ప్రామాణిక్‌లు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. బ్రాహ్మణ, ఓబీసీ, గిరిజన, కాయస్థ, మధువా, రాజ్‌వంశీ ఇలా ఆరు సామాజిక వర్గాలకు చెందిన నేతలను కేబినెట్‌లోకి తీసుకుని బీజేపీ తమ సామాజిక సమానత్వాన్ని చాటింది.

రాష్ట్రంలో ఉత్తర, దక్షిణ ప్రాంతాల నేతలకు సమప్రాధాన్యత నిచ్చింది తొలిసారిగా రాష్ట్రంలో అధికారంలోకి రాబోతున్న క్షణాలను చిరస్మరణీయంగా మార్చాలని బీజేపీ నిర్ణయించింది. ఇందుకోసం భారీసంఖ్యలో అభిమానులు, కార్యకర్తలను తరలించారు. ప్రాంగణమంతా భారీ ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటుచేసి సువేందు, మోదీల పాత ప్రసంగాలను ప్రసారంచేశారు. ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారంచేశారు. పార్టీ జెండాల రెపరెపలతో ప్రాంగణం కాషాయ మయమైంది. ఈరోజు కోసం ఎన్నాళ్ల నుంచో వేచిచూస్తున్నా. ఎట్టకేలకు మా ప్రభుత్వం వచ్చింది. ఇక టీఎంసీ అరాచకాలకు చెల్లుచీటీ పడుతుంది. సరిహద్దు ఆవలినుంచి చొరబాట్లు ఆగిపోతాయి. అరాచకాలను తట్టుకోలేక నా కుమారుడు సొంత రాష్ట్రం నుంచి వలసపోయాడు. ఇప్పుడు తిరిగొస్తాడు అని 80 ఏళ్ల భగవతీదేవి చెప్పారు.

# హైదరాబాద్ పర్యటనలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నివాసాలకు ప్రధాని మోదీ





హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. జూబ్లీ హిల్స్ లో ఉన్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఇళ్లకు వెళ్లారు. మొదటగా పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సైనస్ సమస్య కారణంగా శస్త్ర చికిత్స చేసుకున్న పవన్ కళ్యాణ్ విశ్రాంతి తీసుకుంటున్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ ప్రధానికి ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ అంశాలపై చంద్రబాబు తో ప్రధాని చర్చించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లిన ఫొటోలను ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను కలవడం వివిధ అంశాలపై అభిప్రాయలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, అనంతరం పవన్ కళ్యాణ్ యోగ క్షేమములు తెలుసుకున్నానని సంపూర్ణ ఆరోగ్యంగా వుండాలని కోరుతూ పోస్టు పెట్టారు.


ETERNIA
CANDEUR
Build with Honesty
Building Permit No. 001399/HMDA/00375/SWBP/MDL1/2025
TG RERA Registration No: P02200010709
rera.telangana.gov.in
NOT JUST ANOTHER ADDRESS
A NEW BENCHMARK
Live above everything else
Bachupally
7.5 Acres
2, 2.5 & 3 BHK Homes
2 Clubhouses 68,000+ Sft.
₹1.2Cr* Onwards
PAY 50% + PAY 50%
T&C APPLY*
81959 95999
candeureternia.in

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 May : 2026 Issue:12



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం




తమిళనాడు ముఖ్యమంత్రిగా తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో సీఎంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. మంత్రులుగా ఎన్.ఆనంద్, ఆదావ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజమోహన, డా. టీకే ప్రభు, ఎస్.కీర్తన ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో తమిళనాట 70 ఏళ్ల తర్వాత కొలువుదీరిన డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వంగా టీవీకే నిలిచింది. ఈ కార్యక్రమానికి టీవీకే, విజయ్ అభిమానులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, నటి త్రిష సహా పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. మరోవైపు ఈనెల 13వ తేదీ లోగా అసెంబ్లీ సాక్షిగా విజయ్ బల నిరూపణ చేసుకోవాల్సి ఉంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ సహకారంతో విజయ్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. తమ అభిమాన నటుడు సీఎం కావడంతో విజయ్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

తమిళనాడు ఎన్నికల్లో మట్నత్తం 234 స్థానాలకు గానూ విజయ్ టీవీకే పార్టీ 108 గెలుచుకుంది. రెండు స్థానాల్లో విజయ్ పోటీ చేయడంతో 107 సీట్లు గెలుచుకున్నట్లు అయ్యింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 118 సీట్లు అవసరం. తగినన్ని సీట్లు లేకపోవడంతో పలుమార్లు గవర్నర్‌ను కలిసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి కాంగ్రెస్-5 సీట్లు, సీపీఐ-2, సీపీఎం-2, వీసీకే-2, ఐయూఎంఎల్-2 సీట్ల మద్దతుతో విజయ్ నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

విజయ్ ముఖ్యమంత్రి కావడంతో తమిళనాడు రాజకీయ యవనికపై సరికొత్త శకం ఆరంభమైంది. దశాబ్దాల కాలంగా ద్రవిడ రాజకీయాల అంచున సాగుతున్న సంప్రదాయాలకు స్వస్తి పలుకుతూ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమయ్యారు తమిళ వెట్రి కజగం (టీవీకే) అధినేత, దళపతి జోసెఫ్ విజయ్. కేవలం వెండితెరపైనే కాదు.. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయ రణక్షేత్రంలోనూ ఆయన 'ఒకే ఒక్కడు' అని నిరూపించుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టనున్న తరుణంలో ఆయన ఎంచుకున్న వేషధారణ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా తమిళ రాజకీయ నాయకులు అంటే తెల్లటి ఖద్దర్ చొక్కా, కంచి పట్టు అంచున్న తెల్ల పంచె ధరించడం ఒక ఆనవాయితీ. పెరియార్, అన్నాదురై నుంచి కరుణానిధి, జయలలిత, స్టాలిన్ వరకు అందరూ ద్రవిడ సంస్కృతికి ప్రతీకగా ఆ వేషధారణనే అనుసరించారు. అయితే వీరందరికీ భిన్నంగా విజయ్ తన ప్రొఫెషనల్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. రాజకీయం అంటే కేవలం వేషధారణ మార్చడం కాదు, పని తీరులో ఆధునికతను తీసుకురావడం అనే సందేశాన్ని విజయ్ తన స్టైల్ ద్వారానే చెప్పకనే చెబుతున్నారు. రీల్ సీఎం నుంచి రియల్ సీఎం వరకు సాగిన ఈ ప్రయాణం అద్భుతం. తమిళనాడు ఇప్పుడు కొత్త తరం నాయకత్వంలోకి అడుగుపెడుతోంది అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.



విజయ్ తన రాజకీయ అరంగేట్రం నుంచే యువతను, మధ్యతరగతి వర్గాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఆయన ప్రసంగాలు, మేనిఫెస్టో మాత్రమే కాకుండా ఇప్పుడు ఆయన అప్పీరెన్స్ కూడా 'న్యూ ఏజ్ పాలిటిక్స్'ను ప్రతిబింబిస్తోంది. నేటి తరం యువత ప్రొఫెషనల్ , మోడ్రన్ నాయకత్వాన్ని కోరుకుంటోంది. విజయ్ లుక్ ఆ ఆకాంక్షలకు అద్దం పడుతోంది. సినిమాల్లో మాస్ ఇమేజ్ ఉన్నప్పటికీ పరిపాలనలో డిగ్నిటీ, డిసిప్లిన్ ఉంటాయని ఆయన బాధ్యతలు చేపట్టకముందే నిరూపిస్తున్నారు.







CRESCENT
Building Permission No: 1/C20/00309/2022
TG RERA Registration No: P02500004515 rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
A Landmark Ready to Welcome You
Smart Investment
Grand Returns
PAY 50% NOW 50% ON POSSESSION
LIMITED OFFER
AVAILABLE ON SELECT UNITS ONLY.
T&C Apply*
Price Revision Soon
HANDOVER STARTED
1824 - 2656 SQ. FT.
3 BHK LUXURY HOMES
62,000 SQ. FT. CLUBHOUSE
1.85 CR* ONWARDS
CLUB CRESCENT
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Barbecue Zone
• Aerobic & Dance Room
• Indoor Swimming Pool
+91 70260 17211
Serilingampally, near Gachibowli, Hyderabad.
Scan for Website




# గ్లోబల్ టెక్ హబ్‌గా విశాఖ

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖలో అడుగుపెట్టడం విశాఖకే కాదు ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ రాష్ట్ర భవిష్యత్తును మార్చివేయగల ప్రతిష్ఠాత్మక గూగుల్ డేటా సెంటర్‌కు ఏప్రిల్ 28వ తేదీన శంకుస్థాపన జరిగింది. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఐటీ మంత్రి లోకేశ్, కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసవర్మ తదితరులతో కలిసి ఏప్రిల్ 28వ తేదీన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ కోలీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ పాల్గొన్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు మొదలై మూడున్నర దశాబ్దాలు అవుతోంది. ప్రపంచ పెట్టుబడులు ఎన్నో దేశం నలుమూలలకూ తరలి వచ్చాయి. అందులో కళ్ళు చెదిరే నంబర్లు కూడా ఉన్నాయి. అనేక రాష్ట్రాలు పోటీ పడి భారీ ఇన్వెస్ట్‌మెంట్లు తెచ్చాయి. కానీ అవన్నీ ఒక ఎత్తు గూగుల్ డేటా సెంటర్ ఒక ఎత్తు అని బాబు చెప్పుకొచ్చారు.




గూగుల్ ఐఏ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్తులో తర్లువాడ పేరు మార్మోగుతోందన్నారు. కొత్త ఆవిష్కరణలకు ఏపీ ఎప్పుడూ స్వాగతం పలుకుతోందన్నారు. దేశానికి ఏపీ అంతర్జాతీయ డేటా గేట్ వేగా నిలుస్తుందన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తి కావాలని, ప్రభుత్వ అన్నివిధాలుగా సహకారం అందిస్తుందన్నారు. విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు.

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినట్టు... విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. జూన్ 1వ తేదీ నుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నందుకు రైల్వే మంత్రికి ధన్యవాదాలు. ఈస్ట్ వెస్ట్ కారిడార్ ను కలపటం ద్వారా ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ పరంగా కూడా అభివృద్ధి చేయవచ్చు. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి కూడా తొలి షిప్ మెంట్ ఎగుమతి అవుతుంది. రెన్యూ పవర్ ద్వారా ఇంగాట్ సోలార్ వేఫర్స్ ఉత్పత్తి కూడా మొదలవుతుంది. మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి కాబోతుందని తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి**

విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ ప్రతిపాదించిన సుమారు రూ. 1.3 లక్షల కోట్ల హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా (ఎఫ్.డీఐ) రికార్డు సృష్టించనుంది. 1,000 మెగావాట్ల విద్యుత్ వినియోగంతో నడిచే ఈ భారీ ప్రాజెక్ట్ భారతదేశంలోనే అతిపెద్ద డేటా ఇన్ఫ్రాస్ట్రక్చర్‌గా నిలవనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు.. కృత్రిమ మేధ (ఏఐ) , క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చే ఒక ఇంజిన్. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం ద్వారా విశాఖ కేవలం పరిపాలనా నగరం మాత్రమే కాదు.. గ్లోబల్ టెక్నాలజీ రాజధాని అని చాటిచెప్పారు.

**గ్లోబల్ ఇన్వెస్టర్లకు స్వర్గధామంగా ఏపీ**

గత కొద్ది కాలంగా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ప్రవాహం పెరిగింది. ఆర్సెలార్ మిట్టల్, రీన్యూ పవర్ వంటి దిగ్గజాల అడుగుజాడల్లో ఇప్పుడు గూగుల్ రాకతో రాష్ట్రంపై అంతర్జాతీయ పెట్టుబడిదారులకు నమ్మకం రెట్టింపు అయ్యింది. ఈ భారీ పెట్టుబడితో విశాఖ పరిసర ప్రాంతాల్లో మూడు బృహత్తర టెక్నాలజీ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఇవి ప్రపంచ స్థాయి క్లౌడ్ సర్వీసులు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, డేటా ప్రాసెసింగ్ సదుపాయాలను అందిస్తాయి. స్థానిక స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. పరిశోధన మరియు అభివృద్ధి రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుంది. నైపుణ్యం కలిగిన లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**ఏఐ ఎకానమీ దిశగా ఏపీ...బికాస్ కోలే**

విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌తో ఏఐ ఎకానమీ దిశగా ఏపీ పరుగందుకున్నట్లేనని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే వ్యాఖ్యానించారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్ఠాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి బికాస్ కోలే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. "గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు విశాఖలో చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు పునాది రాయి లాంటిది. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ట్రా ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలు కూడా గూగుల్ నిర్వహిస్తుంది. 10 వేలమందికి పైగా మహిళలకు మైక్రో ఎంట్రప్రైజ్‌గా మారేందుకు కూడా సహకారం అందిస్తుంది. న్యూ ట్రాన్స్‌మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్‌లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయి. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతోపాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా డేటా సెంటర్ నిర్మితమవుతుంది" అని వివరించారు.

**విశాఖ ఇప్పుడు ఏఐ పట్నం**

గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపనతో విశాఖపట్నం దిశ, దశ మారినట్లేనని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ జోస్యం చెప్పారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్ఠాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు హైదరాబాద్‌లో నిర్మించిన సైబర్ టవర్ ఐటీకి ఐకానిక్.గూగుల్ ఏఐ డేటా సెంటర్‌తో విశాఖపట్నం ఇక ఏఐ పట్నంగా మారడం ఖాయం అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నాను. విద్య, వైద్యం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో ఏఐ విప్లవం వస్తోంది. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ద్వారా విశేషమైన సేవలు అందుతాయని విశ్వసిస్తున్నా. ఎంఓయూ కుదుర్చుకున్న అతి తక్కువ సమయంలోనే గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన జరగడం చిన్న విషయమేమీ కాదు. ఏఐ డేటా సెంటర్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించుకునే రోజు దగ్గర్లోనే ఉందనడానికి ఈ వేగం ఒక సంకేతం అని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు.

# మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి..సిఎం రేవంత్ రెడ్డి

నరేంద్ర మోదీ ప్రణాళిక వికసిత్ భారత్ తో కలిసి నడుస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయి అని రాజకీయాల గురించి మాట్లాడవలసిన పనిలేదని అన్నారు.కేవలం అభివృద్ధి గురించి మాట్లాడ దామని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ లో ప్రధాని చేతుల మీదుగా వర్చువల్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ జనాభాలో తెలంగాణ 3 శాతం వాటా కలిగి ఉందని దేశ జిడిపిలో 5 శాతం వాటా ఇస్తున్నదని తెలిపారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని పేర్కొన్నారు. 2047 నాటికి కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారని దీనిలో తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల వాటాను ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.2030 నాటికి తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనమిని సాధిస్తుందని చెప్పారు. మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పైన ప్రధాని దృష్టి సారించాలని కోరారు అన్ని రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు.






## ఘనంగా కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కావ్య రెడ్డిల వివాహం

యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కావ్య రెడ్డి మెడలో మూడు ముళ్లు వేసి వివాహ జీవితాన్ని ప్రారంభించారు. పెళ్లి వేడుక తిరుమల శ్రీవారి సన్నిధిలో 29 ఏప్రిల్ ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఇరువురి కుటుంబ సభ్యులు, సన్నిహితులు హాజరై శు భాకాంక్షలు తెలియజేశారు. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రస్తుతం టైసన్ నాయుడు, హైందవ సినిమాల్లో నటిస్తున్నారు.

అనంతరం హైదరాబాద్ లో వివాహ రిసెప్షన్ ఏర్పాటు చేశారు. పలువురు సినిమా, రాజకీయ ప్రముఖులు సన్నిహితులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో మెగాస్టార్ చిరంజీవి, అక్కినేని నాగార్జున , నాగచైతన్య, సాయి కుమార్, రాజీవ్ కనకాల దంపతులు హాజరయ్యారు.

## ప్రవాసాంధ్రులు విశాఖలో పెట్టుబడులు పెట్టండి.. ఎంపీ భరత్ పిలుపు

వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ప్రవాసాంధ్రులను ఎంపీ భరత్ కోరారు. ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఉత్తర అమెరికా లోని మిల్పిటాస్ లో నిర్వహించిన సమావేశంలో కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ప్రోత్సాహకాలు ఏపీ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఏపీ లో పెట్టుబడులు పెట్టడానికి ఇదే మంచి సమయంఅని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు వెంకట్ కోగంటి , శ్రీకాంత్ దొడ్డపనేని, సుధీర్ ఉన్నం, భక్త బల్ల పాల్గొన్నారు.






## ఇద్దరు భారతీయ జర్నలిస్టులను వరించిన పులిట్జర్

పాత్రికేయ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పులిట్జర్ పురస్కారం ఈసారి ఇద్దరు భారతీయ జర్నలిస్టులను వరించింది. డిజిటల్ నిఘా వ్యవస్థలు, సైబర్ మోసాల వెనుకున్న వ్యవహారాలను లోతుగా అధ్యయనం చేసి, వెలుగులోకి తెచ్చినందుకు ఆర్కే ఆనంద్, సుపర్ణా శర్మలకు ఈ గౌరవాన్ని అందజేస్తున్నట్టు కొలంబియా యూనివర్సిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇలుస్ట్రేటెడ్ రిపోర్టింగ్, కామెంటరీ విభాగంలో వీరిని ఎంపిక చేసింది. ప్రముఖ మీడియా సంస్థకు చెందిన నటాలీ ఒబికో పియర్సన్‌తో కలిసి ఈ అవార్డును వారు సంయుక్తంగా అందుకోనున్నారు.వీరి పరిశోధనాత్మక ప్రాజెక్ట్ ట్రాప్డ్' పేరుతో ప్రచురితమైంది. భారతదేశంలో ఒక ప్రముఖ న్యూరాలజిస్ట్ డిజిటల్ అరెస్ట్ స్కామ్‌కు ఎలా బాధితుడిగా మారారో ఈ కథనం కండ్లకు కట్టినట్టు వివరించింది. జర్నలిజం, సాహిత్యం, సంగీత రంగాల్లో కొలంబియా యూనివర్సిటీ ఏటా పులిట్జర్ అవార్డులను ప్రకటిస్తుంది. పరిశోధనాత్మక రిపోర్టింగ్, పబ్లిక్ సర్వీస్ జర్నలిజంలో అద్భుత ప్రతిభావంతులకు ఈ అవార్డు ఒక గ్లోబల్ బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు.

# 'పీ-4' స్ఫూర్తితో గ్రామాలకు త్రాగునీటి ట్యాంకర్, రైతులకు పరికరాలు అందజేసిన ఎన్ఆర్ఐ రాజా కసుకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను తగ్గించేందుకు మరియు చిన్న రైతులకు సహాయంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం **(TANA)** కోశాధికారి, ప్రముఖ ఎన్ఆర్ఐ రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వేసవి కాలంలో త్రాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ. 4 లక్షల విలువైన త్రాగునీటి ట్యాంకర్‌ను హనుమాన్ జంక్షన్, వీరావల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందజేశారు. అదేవిధంగా చిన్న రైతులకు ఉపయుక్తంగా రూ. 75 వేల విలువైన వీడ్ వాకర్ (వ్యవసాయ పరికరం)ను కూడా విరాళంగా అందించారు.

ఈ సందర్భంగా అందజేసిన త్రాగునీటి ట్యాంకర్ మరియు వాటర్ డిస్పెన్సర్‌ను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, కృష్ణా జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్దె అనూరాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు సమిష్టిగా ప్రారంభించారు. 'పీ-4' స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ట్యాంకర్ ద్వారా గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ మాజీ చైర్మన్ కోనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడం సామాజిక బాధ్యతగా భావించి రాజా కసుకుర్తి చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాజా కసుకుర్తి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇతర నాయకులు కూడా మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందించడం వల్ల వారి పనులు సులభమవుతాయని, ఈ కార్యక్రమం వారికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, కృష్ణా జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్దె అనూరాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, ఆర్టీసీ మాజీ చైర్మన్ కోనకళ్ల నారాయణరావు తదితరులతో పాటు గ్రామానికి చెందిన ప్రముఖులు కలపాల శ్రీధర్, గుండపనేని ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ పిల్లా అనిత, రామారావు, అమృతవల్లి సూర్యనారాయణ, లంక అజయ్, మందాది రవీంద్ర మరియు ఇతర గ్రామ పెద్దలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాజా కసుకుర్తి తన సందేశంలో గ్రామీణ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం మరియు చిన్న రైతులకు అవసరమైన పరికరాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఆయన పంపిన ఈ సేవా కార్యక్రమం గురించి స్థానిక ప్రముఖుడు కలపాల శ్రీధర్ వివరించి, రాజా కసుకుర్తి గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తున్నారని, ఈ ట్యాంకర్ మరియు వ్యవసాయ పరికరాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుని, రాజా కసుకుర్తి సేవలు గ్రామాల్లో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.





# ఏపీ మంత్రుల సింగపూర్ పర్యటన విజయవంతం

సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం పర్యటించింది. ఏపీ మంత్రుల బృందం ఏప్రిల్ చివరి వారంలో సింగపూర్‌లో వారం రోజుల పాటు "స్వర్ణ ఆంధ్ర విజన్ 2047" కోసం స్టడీ టూర్ నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్ యాదవ్, సత్యప్రసాద్, జనార్ధన్ రెడ్డి లు సింగపూర్ లోని స్మార్ట్ సిటీ మౌలిక సదుపాయాలు, డిజిటల్ పరిపాలన, పారిశ్రామిక ప్రణాళికలు మరియు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లను పరిశీలించారు.

స్వర్ణ ఆంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రపంచస్థాయి పరిపాలన, నగర ప్రణాళిక, టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడం.సింగపూర్ మాదిరిగా భూ వినియోగ విధానాలు, పారిశ్రామిక కారిడార్లు, అమరావతి అభివృద్ధికోసం అవసరమైన డిజిటల్ గవర్నెన్స్ నమూనాల ద్వారా మంత్రులు అధ్యయనం చేశారు.మంత్రుల పర్యటన విశేషాలను ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయాలని ముఖ్యమంత్రి కోరారు. మంత్రుల సింగపూర్ పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

# నేపాల్ రాజధాని ఖాట్మండులో ఘనంగా తెలుగు కవి సమ్మేళనం

తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం చోటు చేసుకుంది. రాష్ట్ర దేశ సరిహద్దులు దాటి పొరుగు దేశం నేపాల్ లో అరుదైన తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. ఇండో నేపాల్ కవి సమ్మేళనం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 20 మంది ప్రఖ్యాత కవులు కవితా గానం చేశారు. వందమందికి పైగా తెలుగువారు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి నేపాల్ రాజధాని ఖాట్మండులో క్రిస్టల్ పశుపతి హోటల్ వేదిక అయ్యింది. ఐఏఎస్ అధికారి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తన మిత్రబృందం ఆధ్వర్యంలో 135 మంది తెలుగు వారితో చేపట్టిన నేపాల్ యాత్రలో భాగంగా ఈ కవి సమ్మేళనం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్శిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ ఎస్ రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జివి శ్యామ్ ప్రసాద్ లాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ సమ్మేళనంను ప్రారంభించారు. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం విశ్వ జనీనమైనదని యాత్రల వలన సాహిత్య కారులకు ప్రపంచ జ్ఞానం విస్తృతమవుతుందని అన్నారు. ఈ కవి సమ్మేళనంలో బుర్ర వెంకటేశ్వర్లు, గాజుల రవీందర్,పల్లి సుజాత,గోపాల్ మాదిశెట్టి, రావికంటి శ్రీనివాస్,గంగాధర్ స్తంభంకాడి,సివి శ్రీనివాస్, డాక్టర్ కూరెళ్లి పద్మాచారి, కృష్ణ గోపాల్, శ్రీనివాస్ రావు ముత్తినేని , డా దాసోజూ జ్ఞానేశ్వర్,సంపత్ అశోక్ జ్యోతి, గోనె శ్రీనివాస్ ప్రేమలత తదితరులు పాల్గొని కవితలు వినిపించారు. గోపాల్ మాదిశెట్టి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.



# తానా (TANA) న్యూజెర్సీ ఆధ్వర్యంలో ఎడిసన్‌లో 600 మందికి ఆహార పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో "స్థానిక సమాజానికి సేవ" కార్యక్రమం భాగంగా ఎడిసన్‌లో భారీ స్థాయిలో ఆహార పంపిణీ మరియు వేడి భోజనాల సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మిడిల్సెక్స్ కౌంటీలో సుమారు 600 మంది లబ్ధిదారులకు సహాయం అందించారు. సమాజానికి అవసరమైన సమయంలో అండగా నిలవాలనే తానా సంకల్పాన్ని ఈ కార్యక్రమం మరోసారి ప్రతిబింబించింది. ఈ సందర్భంగా వాలంటీర్లు సమిష్టిగా కృషి చేసి వందలాది వేడి భోజనాలను సిద్ధం చేసి, అవసరమైన కుటుంబాలకు అత్యవసర సరుకులతో కూడిన గ్రోసరీ బ్యాగులు అందజేశారు. డ్రైవ్-త్రూ విధానంలో క్రమబద్ధంగా పంపిణీ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతంగా సేవలు అందించారు. వంట నుండి ప్యాకింగ్ వరకు, పంపిణీ నుండి నిర్వహణ వరకు ప్రతి దశలో వాలంటీర్లు అంకితభావంతో పనిచేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సేవా కార్యక్రమానికి తానా అధ్యక్షులు డా. నరెన్ కోడలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు మద్దతుతో కార్యక్రమం విజయవంతమైంది. వారి మార్గదర్శకత్వం తానా సేవా కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ప్రేరణనిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తానా న్యూజెర్సీ బృందం కీలక పాత్ర పోషించింది. న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు సమన్వయంతో కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడగా, తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆర్థిక మరియు నిర్వహణ అంశాల్లో ముఖ్యంగా తోడ్పడ్డారు. ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక తమ అనుభవంతో కార్యక్రమాన్ని బలోపేతం చేశారు. యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి యువతను సమీకరించి కార్యక్రమంలో చురుకైన భాగస్వామ్యాన్ని కల్పించగా, న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భరతవారపు కూడా సహకారం




అందించారు. అదనంగా రవి మాచెర్ల, సుందర్ బి. గోపినాథ్, దశరథ్, సుధీర్ రాంపురం, వంశీ నరేపలుపు వంటి వాలంటీర్లు తమ సమయం, శ్రమను అంకితం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా పలు హైస్కూల్ విద్యార్థులు మరియు రట్గర్స్ ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వంట, ప్యాకింగ్, పంపిణీ కార్యక్రమాల్లో చురుకుగా సేవలందించడం విశేషంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో యువత పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమాజానికి సేవ చేయాలనే భావనను యువతలో పెంపొందించడం తానా ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి వాలంటీర్, దాత, సహాయకులకు తానా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.



# తానా విల్ అండ్ ట్రస్ట్ కార్యక్రమం విజయవంతం


ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ తాజాగా నిర్వహించిన విల్ అండ్ ట్రస్ట్ కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎంతోమంది పాల్గొన్నారు. దాదాపు 100 మందికిపైగా కుటుంబాలు తమ విల్ అండ్ ట్రస్ట్ పత్రాలను తమ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవడంతో పాటు తమ సంతతి వారికి ఉప యోగపడేలా చేసుకున్నాయి. ఎస్టేట్ ప్లానింగ్ ప్రాముఖ్యతపై కూడా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. విల్ మరియు ట్రస్ట్ వంటి ముఖ్యమైన పత్రాలను కలిగి ఉండటం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా చాలామందికి తెలిసింది. ఈ కార్యక్రమం ద్వారా పలు సేవలను తానా టీమ్ అందించింది. నిపుణుల సలహాలు, ఉచిత నోటరీ సేవలు, ఉచిత డాక్యుమెంట్ ప్రింటింగ్, ఇతరత్రా సేవలను అందజేసింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తమ మార్గదర్శకత్వాన్ని, నిరంతర సహకారాన్ని అందించిన తానా నాయకత్వ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. తానా ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని తదితరులు ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఓస్టన్, తనిష్క్ యుఎస్ ఎ, స్ప్రింగ్ ఈగిల్స్ సంస్థలకు ఇతరులకు తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.

# కాలేజీ విద్యార్థులకు ఉపయోగపడిన తానా (TANA) మిడ్ - అట్లాంటిక్ స్కాలర్‌షిప్ వెబినార్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం కొత్తగా కాలేజీలో చేరబోయే విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు అలాగే తల్లితండ్రులకు కాలేజీ అడ్మిషన్ల ప్రక్రియపై విలువైన సూచనలు అందించేందుకు నిర్వహించిన తానా స్కాలర్ షిప్ వెబినార్ కార్యక్రమం విజయవంతమైంది. ఇందులో స్కాలర్ షిప్ లకు సంబంధించి విలువైన సూచనలను కూడా తెలియజేశారు. ఉన్నత విద్య అవకాశాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తితో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ వెబినార్‌లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రవేశాలు, స్కాలర్ షిప్ లను పొందే అవకాశాల గురించి తెలుసుకున్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రొఫైల్‌ను ఎలా బలోపేతం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలను ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. అమెరికాలో కాలేజీ దరఖాస్తులకు ఉపయోగపడే స్కాలర్‌షిప్ గైడ్ ను హాజరైన వారికి తానా నాయకులు అందించారు.తానా అధ్యక్షులు డా. నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వెంకటరావు అడుసుమల్లి అందించిన సహకారం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతమైంది. తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ.. భవిష్యత్తు విజయాలకు విద్యే బలమైన పునాది అని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా తదుపరి తరాన్ని నడిపించడానికి, వారిని ఉత్తేజితం చేయడానికి మరియు సాధికారత కల్పించడానికి తానా ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

తమ నైపుణ్యంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారి విద్యా లక్ష్యాల వైపు ప్రేరేపించిన కాలేజి కౌన్సెలర్, అకడమిక్ కోచ్ జో కేతార్ కి ప్రత్యేక ధన్యవాదాలను తానా నాయకులు తెలియజేశారు.





# ఘనంగా డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం (TAGDV) ఉగాది వేడుకలు ...

డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం (టిఎజిడివి) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ ఉగాది సాంస్కృతిక పోటీలు--2026 ఘనవిజయం సాధించాయి. భారతీయ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 200కు పైగా పోటీదారులు పాల్గొనగా, 600 మందికి పైగా ప్రేక్షకులు హాజరై ఉత్సాహంగా వీక్షించారు. పిల్లలు, యువత వివిధ వయో విభాగాల్లో పాటలు, నృత్యాలు, తెలుగు ప్రసంగ పోటీల్లో తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమం మొత్తం తెలుగు సంస్కృతి, సంప్రదాయాల సుగంధంతో కళకళలాడింది. ఈ సందర్భంగా సంఘ కార్యవర్గం మాట్లాడుతూ, "పోటీలకు లభించిన స్పందన, పిల్లలు చూపిన ప్రతిభ ఎంతో ప్రేరణనిచ్చింది. భవిష్యత్ తరాలకు తెలుగు భాషా సంస్కృతిని చేరవేయడమే మా లపోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీనివాస్ చాగంటి, డా. అన్నపూర్ణ చాగంటి, డా. మధు దౌలపల్లి, గురు శ్రీమతి మహాలక్ష్మి నారాయణ, శ్రీమతి శివరంజని బతుల, హరికృష్ణ మహర్షి, గురు శ్రీమతి కృష్ణ ప్రియ వోగేటి, గురు శ్రీమతి సంగీత బాలచందర్, గురు శ్రీమతి శ్రావణి నాగబండి, గురు శ్రీమతి భారతి అశోక్, శ్రీమతి రవీనా తుమ్మల, శ్రీమతి సౌమ్య మడకసిర పాల్గొని తమ సూచనలు, ప్రోత్సాహంతో పోటీలకు మరింత మెరుగులు దిద్దారు. యూత్ కమిటీ సభ్యులు యుక్త బుంగటావుల, ఆదిత్య అనంతుని, అద్వైత్ బొందుగుల, తనిష్క కర్రోతు, స్తుతి రాకోతు, పార్ధ కర్రోతు, క్రీషిత నందమూరి, విద్యా రెడ్డి కర్ర, ఆర్యన్ పసుపుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ రోజంతా ఎంసీలుగా వ్యవహరించారు. వీరికి శ్రీమతి కవిత కురుకుండా, కృష్ణ నందమూరి మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా సంఘం తరఫున ఫోటోగ్రఫీ సేవలు అందించిన విశ్వనాథ్ కొగంటికి, ధ్వని--దృశ్య (AV) సేవలు అందించిన రమణ రాకోతుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలంకరణల సమన్వయానికి ఆదీ గుప్తా, వేదికను అందించిన భారతీయ టెంపుల్ కమిటీకి సంఘం ధన్యవాదాలు తెలిపింది. క్ష్యం" అని పేర్కొన్నారు. ఈ విజయానికి అధ్యక్షుడు తులసి రామమోహన్ రావు తల్లూరి, ఉపాధ్యక్షుడు హరీష్ అన్నబత్తిన, కార్యదర్శి సురేష్ బొందుగుల, ట్రెజరర్ మధు బుడాటి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ చుందూరి, జాయింట్ ట్రెజరర్ శివ అనంతుని, సభ్యులు కవిత కురుకుండా, సునీత సిద్ధపురెడ్డి, కృష్ణ నందమూరి, విక్రమ్ అర్జుల, సురేష్ యలమర్తి,

# హాంకాంగ్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు



**హాంకాంగ్‌లో ఉగాది వేడుకల ఘనోత్సవం**

హాంకాంగ్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. లీజర్ అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోని తుంగ్ చుంగ్ కమ్యూనిటీ హాల్ ఈ వేడుకలకు వేదికగా నిలిచింది. విశాలమైన హాల్, అద్భుతమైన వేదిక, సమాఖ్య సభ్యుల శ్రద్ధతో చేసిన అలంకరణలతో ఆ ప్రాంగణం మరింత ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా మారింది.. ప్రవేశద్వారంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ టేబుల్ వద్ద అతిథులను సంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించారు. ఉత్సాహభరితమైన సంధ్యాసమయాన కార్యక్రమం వినాయక ప్రార్థనతో ప్రారంభమై, అనంతరం తెలుగు బడి విద్యార్థులు ఆలపించిన 'మా తెలుగు తల్లి' గీతంతో వేడుకలకు శుభారంభం లభించింది.



**ఈ వేడుకలకు హాజరైన గౌరవనీయులు:**

హాంకాంగ్ ఽ మకావోలోని భారత కాన్సులేట్ జనరల్ నుండి గౌరవ కాన్సులర్, గౌ. శ్రీమతి దీప్తి పెరుమాళ్ గారు; ఐలాండ్స్ ఆఫీస్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్, వీతీ. రైర్సన్ ఇప్ గారు; తుంగ్ చుంగ్ కేర్ టీమ్ కెప్టెన్, మిస్. మే చౌ గారు, వారందరి సాన్నిధ్యం వేడుకలకు మరింత గౌరవాన్ని చేకూర్చింది. స్థాపక సభ్యురాలు శ్రీమతి జయా పీసపాటి గారు సభ్యులను, అతిథులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, సమాఖ్య అభివృద్ధి పట్ల సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్న ప్రయత్నంగా మొదలైన ఈ సమాఖ్య, నేడు హాంకాంగ్‌లోనే కాక ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారసత్వాన్ని ప్రతిష్టాత్మకంగా నిలబెట్టేందుకు కృషి చేస్తూనే వుందని పేర్కొన్నారు.

"ఈ ప్రయాణానికి దోహదపడిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు --- మనకు మార్గనిర్దేశం చేసిన గురువులకు, శిష్యులకు, ప్రతి కార్యక్రమం వెనుక నిలిచిన తల్లిదండ్రులకు, మరియు తమ అదృశ్య ప్రయత్నాలతో ఈ విజయాలకి భాగస్వాములైన స్వచ్ఛంద సేవకులకు, శ్రేయోభిలాషులకు.... మీలో ప్రతి ఒక్కరూ ఈ అభివృద్ధికి మూలస్తంభాలు" అని కొనియాడారు.

గౌరవ కాన్సులర్ శ్రీమతి దీప్తి పెరుమాళ్ మరియు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ వీతీ. రైర్సన్ ఇప్, ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, సమాఖ్య రెండు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు అభినందనలు తెలిపారు.

భారత దేశం నుంచి ప్రముఖ సాహితీవేత్త, పద్మశ్రీ, పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాంగ్ కాంగ్ తెలుగు వారందరికీ వీడియో ద్వారా తమ ఉగాది శుభాకాంక్షలు తెలియజేయడం, వారందరిని ఎంతో సంతోషింపజేసింది. ప్రతి సంవత్సరం అందించే ఉగాది పురస్కారం ఈసారి "హనుమాన్ చారిటీ" స్థాపకులు అయిన నవీన్ సిధ్వాని మరియు మిస్ బియాంక సాధ్వని, తండ్రి-కూతురు జంటకు లభించింది.



# తెలుగు కళా సమితి (TFAS) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాలు

తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూ జెర్సీ లో జరిగిన ఉగాది వేడుకలు, పురస్కారాల ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పద్మభూషణ్ డా. నోరి దత్తాత్రేయుడు , ఉపేంద్ర చివుకుల , గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ పాల్గొన్నారు. తెలుగు కళా సమితి అధ్యక్షుడు మధుసూదన్ రావు అన్నా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ డా. నోరి దత్తాత్రేయుడు మాట్లాడుతూ భాషే సాంస్కృతిక వారధి, ఒక జాతి ప్రతీకతను అస్తిత్వన్ని చాటి చెప్పేది మాతృభాషే. తెలుగు వారి సమక్షంలో ఈ ఉగాది పురస్కారం అందుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నన్ను వైద్య ఆరోగ్య రంగానికి నన్ను ప్రత్యేక సలహాదారుగా నియమించారని తెలిపారు.




తెలుగు కళా సమితి అధ్యక్షులు మధుసూదన్ రావు అన్నా మాట్లాడుతూ తనకు దక్కిన రెండు సంవత్సరాల సేవను బాధ్యతతో సంతోషంగా నిర్వహించానని తెలిపారు. తెలుగు వారి సంస్కృతిని వారసత్వాన్ని కాపాడుతున్నందుకు తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులను మన్నవ సుబ్బారావు అభినందించారు. మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనుగడ సాధించదని ఆర్పీ పట్నాయక్ అన్నారు. టిఎఫ్ఏఎస్ మాజీ అధ్యక్షులు దాము గేదెలకు జీవిత కాల సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కోకిల మంజులశ్రీ పంచాంగం శ్రవణం చేశారు. ఫొటో ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో 2024-26 టిఎఫ్ఏఎస్ కార్యవర్గ సభ్యులు సత్య వెంకటతాత, ప్రసాద్ ఊటుకూరి,వాణి కూనిశెట్టి ,శేషగిరిరావు కంభంనెట్టు , అరుంధతి సావెల్లి , వరలక్ష్మి రాధాకృష్ణ, లతా మాదిశెట్టి , లోకంధర్ పాల్గొన్నారు. స్వర సామ్రాట్ డా. టి శరత్ చంద్ర, రంగస్థల కళాకారులు అశోక్ చింతకుంటను ఉగాది పురస్కారాలతో సత్కరించారు. 2026-28 కిగాను అధ్యక్షురాలుగా ఎన్నికైన ఉమా మాకం తోపాటు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులతో సుధాకర్ ఉప్పల ప్రమాణ స్వీకారం చేయించారు.



# విజయవంతంగా తెలుగు సింగపూర్ ప్రీమియర్ లీగ్ (TSP T10) టోర్నమెంట్

టీం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన TSP T10 --- తెలుగు సింగపూర్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్, మే డే సందర్భంగా Terusan Recreation Centre వద్ద ఘనంగా ముగిసింది. ఏప్రిల్ 18 నుంచి మే 1 వరకు నాలుగు వారాంతాల్లో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో, సింగపూర్ నలుమూలల నుంచి వచ్చిన తెలుగు కార్మికులు, ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తం 18 జట్లు పోటీపడిన ఈ టోర్నమెంట్‌లో, లీలా నాగేశ్ నాయకత్వంలోని తెలుగు వారియ-ర్స్ జట్టు విజేతగా నిలవగా, సాహు చంద్రశేఖర్ నాయకత్వంలోని మెగాయార్డ్ రైడర్స్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 17 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగగా, 250కి పైగా ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు వరుసగా SGD1,116 మరియు SGD558 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశారు.

వ్యక్తిగత విభాగంలో బండి శ్రీనివాస్ రెడ్డి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకోగా, శ్యామ్ ఉత్తమ ఆల్‌రౌండర్‌గా, ఆంథోనీ ఉత్తమ బౌలర్‌గా, విజ్జు ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా ఎంపికయ్యారు. మెగాయార్డ్ రైడర్స్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు వ్యక్తిగత అవార్డులు గెలుచుకోవడం ఆ జట్టు ప్రతిభను ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సారిక ప్రసాద్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.





అలాగే రాంబాబు పాతూరి (కాకతీయ కల్చరల్ అసోసియేషన్), రత్న కుమార్ కవుటూరు (శ్రీ సాంస్కృతిక కళాసారథి), సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్ష్యులు రంగా రవి, చౌదరి జె తదితరులతో పాటు శేషారావు గూడూరి, వినయ్ కుమార్ సూర్యదేవర, సురేంద్ర చెబ్రోలు, చంద్రశేఖర్ చిలుకూరి, హనుమంతరావు మాదాల, అమ్మయ్య చౌదరి, గంగాధర్ తాటి, సతీష్ పారేపల్లి, వేణు నార్నే తదితర ప్రముఖులు విచ్చేసి నిర్వాహకులను మరియు క్రీడాకారులను అభినందించారు.






# సింగపూర్‌లో ఘనంగా వద్దిపర్తి పద్మాకర్ భాగవత సప్తాహం

శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక, ప్రవచననిధి, త్రిభాషా మహాసహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ పరమార్థ, క్రాఫ్ట్ వోయేజెస్ సంస్థల ఆహ్వానం మేరకు సింగపూర్ విచ్చేసి, 2026 ఏప్రిల్ 18 నుండి 24 వరకు 409వ భాగవత సప్తాహాన్ని ఘనంగా నిర్వహించారు. అష్టాదశ పురాణాలలో మకుటాయమానమైన శ్రీమద్భాగవతం, వేదవ్యాస మహర్షి రచించిన 18,000 శ్లోకాలతో, 12 స్కంధాలతో కూడిన మహాగ్రంథం. వేదమనే కల్పవృక్షం నుండి పండిన ఫలంగా దీనిని వర్ణిస్తారు. యోగేశ్వరుడైన శ్రీకృష్ణుని స్వరూపమే భాగవతమని, 'కృష్ణుడే భాగవతం.. భాగవతమే కృష్ణుడు' అని పెద్దలు పేర్కొంటారు. భాగవత మహిమను అన్ని పురాణాలు కొనియాడాయి. 'భాగవతం వినగానే బాగవుతాం' అనే ఆర్యోక్తి ప్రసిద్ధి.

సప్తాహం అనగా ఏడు రోజులపాటు దీక్షతో ఋత్వికులు, పండితులు పాల్గొన్న వారి గోత్రనామాలతో భాగవత పారాయణం నిర్వహించడం. ప్రతిరోజూ గురువుగారి ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి. సప్తాహంలో భాగంగా రుక్మిణీ కళ్యాణం, లక్ష్మీనారాయణ హోమం వంటి వైభవోపేత కార్యక్రమాలు కూడా జరిగాయి. చివరి రోజున సప్తాహ ఫలితాన్ని పాల్గొన్న వారికి సమర్పించారు. ఇప్పటివరకూ శుకస్థల్, కాశీ, అయోధ్య, మధుర, బృందావనం వంటి సప్తమోక్షపురాలతో పాటు అమెరికా, దుబాయి, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, జర్మనీ, డెన్మార్క్ తదితర దేశాల్లో 408 సార్లు భాగవత సప్తాహాలు నిర్వహించిన ధార్మిక వరేణ్యులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్.. 409వ సప్తాహాన్ని సింగపూర్‌లో ప్రప్రథమంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి ప్రవచనాలు విని, ఆశీస్సులు అందుకొని భక్తిభావంతో పులకించిపోయారు.

ఈ సప్తాహంలో భాగంగా అక్షయ తృతీయ నాడు (మూడవ రోజు), భగవత్కృపా గురుకటాక్షాలతో శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం ద్వారా గురువుగారు అష్టాదశ పురాణాల నుండి సంకలనం చేసిన 100 స్తోత్రాల గ్రంథం "స్తోత్ర పద్మాకరము", అలాగే స్నిగ్ధ ఆకుండి రచించిన "అర్జున అండ్ అభిరామి -- ద సెలెస్టియల్ థెఫ్ట్" పుస్తకాలను అమృతహస్తాలతో ఆవిష్కరించారు. ప్రతిరోజూ భక్తులు ప్రవచనాలను ఆస్వాదించి దివ్యానుభూతిని పొందారు. ఈ కార్యక్రమానికి మద్దతు అందించిన హోస్టులు శ్రావంతి, వల్లి జాహ్నవి, ప్రసన్న, శ్రీదేవి, రాంసుధ, అపర్ణ, పావని గార్లకు హృదయపూర్వక భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజులపాటు వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఈ భాగవత సప్తాహాన్ని విజయవంతంగా నిర్వహించిన పరమార్థ, క్రాఫ్ట్ వోయేజెస్ సంస్థలకు మరియు పాల్గొన్న భక్తులందరికీ శ్రీ ప్రణవపీఠాధీశులు అనేక మంగళాశాసనాలు అందించారు.

# ఘనంగా స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమి 7వ వార్షికోత్సవం



సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమం ప్రొఫెసర్ శ్రీ బి.వి.ఎస్. చౌదరి, శ్రీమతి రాజ్యలక్ష్మి చౌదరిగార్ల సమక్షంలో సింగపూర్ శివకృష్ణ దేవాలయంవారి ఫంక్షన్ హాలు వేదికగా ఏప్రిల్ 25న జరిగింది. స్వరలయ సంస్థ విద్యార్థుల సంగీత మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆహూతులను అలరించారు. కుమారి శ్రీవిద్య పంతువరాళి రాగంలో "ఎన్నగాను రామభజన" త్యాగరాజ కీర్తనను హృద్యంగా గానం చేసి ప్రేక్షకుల శుభకామనలు అందుకున్నారు. స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు, గురు శేషుకుమారి సంగీత ప్రదర్శనలో ఆలపించిన త్యాగరాజ కీర్తన "ప్రక్కల నిలబడి", ఒక "మీరా భజన్" మరియు విద్యార్థులతో కలిసి చేసిన జానపద గీతం ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నాయి.

తరువాత తెలుగు విశ్వవిద్యాలయం గ్రేడ్ మరియు యూనివర్సిటీ కోర్సులలో ఉత్తీర్ణులైన సంగీత విద్యార్థులకు ఎజ శ్రీ నిత్యానందరావు అర్హతాపత్రాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమతి శేషుకుమారి సంగీత ప్రస్థానాన్ని ప్రశంసించారు. చదివినది ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అయినా చిన్నతనంనుంచీ సంగీతం పట్ల ఉన్న ఆసక్తి, అనురక్తి కర్నాటక సంగీత రీతులను, లోతులను కొలిచేలా, సంగీతకళను భావితరాలకి అందించేలా ఆమెను నడిపిస్తున్నాయని ఆయన అన్నారు. స్వరలయ విద్యార్థులు భవిష్యత్తులో కర్నాటక సంగీతరంగంలో తమవైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

హార్మనీ ఒ హ్యూస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్యామల ప్రసంగిస్తూ 2025లో తిరుపతిలో అన్నమాచార్య 500వ జయంతి ఉత్సవాలలో చేసిన సంగీత కచేరీ, శ్రీమతి శేషుకుమారి వంశీ-సీల్వెల్ ఫౌండేషన్ వారి మంగళంపల్లి బాలమురళీకృష్ణ అవార్డ్ అందుకోవడం స్వరలయసంస్థ సాధించిన కొత్త మైలురాళ్ళని కొనియాడారు. గురు శ్రీమతి శేషు కుమారిని "సింగపూర్ గాన కోకిల"గా అభివర్ణిస్తూ, ఆమె శిష్యులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదే సందర్భంలో కుమారి మనోజ్ఞ అనే గాత్రసంగీత విద్యార్థి మాట్లాడుతూ కర్నాటక గాత్ర సంగీతాన్ని ఒక నా-శ్రీవజవశ్రీ ఆప్షనల్ సబ్జెక్టుగా తీసుకుని పరీక్షలు వ్రాసేందుకు మీజు (సింగపూర్ విద్యాశాఖ) తాను అనుమతి సాధించగలగటం విశేషం అనీ, ఇది తన గురువు ఇచ్చిన స్ఫూర్తి, మార్గదర్శకత్వం వల్లనే సాధ్యమైందనీ, సంగీతం ఒక సబ్జెక్టుగా తీసుకోవడంతో ఇటు సంగీతంలో కృషి, అటు చదువుకునే సమయాన్ని సమర్ధవంతంగా వాడుకోవడం వీలవుతోందని చెప్పారు. ఈ సంవత్సరం స్వర లయ ఆర్ట్స్ తన కార్యకలాపాలను విస్తరించి, గురు శ్రీమతి కృష్ణ శృతి గారి మార్గదర్శకత్వంలో కూచిపూడి నృత్యాన్ని ప్రవేశపెట్టినట్లు శ్రీమతి శేషుకుమారి వివరించారు.

ఈ వేడుకలో మరో ప్రత్యేక ఆకర్షణగా, గురు శ్రీమతి శేషుకుమారి తాళం మరియు రాగం నేర్పించేందుకు వినూత్నమైన సంగీత ఆటలను ప్రవేశపెట్టారు. ఇవి ప్రత్యక్షంగా వేదికపై నిర్వహించబడి, సంగీత శిక్షణలో ఒక కొత్త పోకడను పరిచయం చేశాయి. యూ.టీ.ఐ.ఏ.ఈ.సీ చైర్మన్ శ్రీ రాయ్ మరియు ట్రెజరర్ ఙ. ూఎవంష్ట్ర బాబు , కళ గారు , శ్రీ శివ కృష్ణ ఆలయ చైర్మన్ మరియు మేనేజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.









# ఆటా మహాసభలు...వివిధ నగరాల్లో కార్యక్రమాలు



అమెరికా తెలుగు సంఘం (ఆటా) జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు మేరీల్యాండ్‌లోని బాల్టిమోర్‌లో జరగనున్న 19వ ఆటా జాతీయ మహాసభలు, యువజన సదస్సును పురస్కరించుకుని వివిధ నగరాల్లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. డల్లాస్‌లో స్థానిక తెలుగు కమ్యూనిటీ నుంచి సుమారు 100 మందికి పైగా సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా మాట్లాడుతూ, తెలుగు కమ్యూనిటీకి ఆటా అందిస్తున్న వివిధ సేవలను, నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. బాల్టిమోర్ కన్వెన్షన్ మహాసభల గురించి కూడా మాట్లాడుతూ, ఈ మహాసభల విశిష్టతను తెలియజేస్తూ, హారిస్‌బర్గ్ తెలుగు వారందరూ పెద్ద సంఖ్యలో మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఆటా హారిస్‌బర్గ్ లోకల్ చాప్టర్ రీజినల్ కోఆర్డినేటర్ విభీషణ్ రెడ్డి నేతృత్వంలో కోర్ టీమ్ సభ్యులు చిత్రారెడ్డి బుర్రి, లక్ష్మణ్ బుద్దినేని, సాంబశివ రెడ్డి ఎల్లంకి, సంతోష్ మిట్టపల్లి, రాజ్ కాట్ల, రాకేష్ పైడి, మరియు ఎస్.వి.ఆర్ రెడ్డి తమ సమిష్టి కృషితో ఈ వేడుకను విజయవంతం చేశారు.

న్యూజెర్సీలోని 'రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్'లో నిర్వహించిన నిధుల సేకరణ, ప్రచార కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి సుమారు 250 మందికిపైగా ప్రవాస తెలుగు వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 625,000 డాలర్ల భారీ నిధులు సేకరించినట్లు ఆటా కోశాధికారి శ్రీకాంత్ గుడిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటా ప్రెసిడెంట్ జయంత్ చల్లా మాట్లాడుతూ ఆటా మహాసభల ప్రచార కార్యక్రమాలకు అన్నీ చోట్ల మంచి స్పందన కనిపించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇక్కడ నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి మీరంతా వచ్చి మద్దతు ఇవ్వడం మరింత ఉత్సాహం కలుగుతోందన్నారు. రాబోయే కాన్ఫరెన్స్‌లో చేపట్టబోయే వివిధ కార్యక్రమాలను ఆయన వచ్చినవారికి తెలియజేశారు. తెలుగు వారందరూ కలిసికట్టుగా వచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆటా ట్రస్టీ విజయ్ కుందూరు, కాన్ఫరెన్స్ కన్వీనర్ శ్రీధర్ బనాలా మాట్లాడుతూ.. సభలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రేక్షకులకు వివరించి, అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ వేడుకలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ ఎలక్ట్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాటలు, డ్యాన్స్ మరియు బ్యూటీ పీజెంట్ పోటీల్లో యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, ఇమ్మిగ్రేషన్ సమస్యలపై ఈ సారి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటా మాజీ అధ్యక్షుడు పరమేష్ భీంరెడ్డి, బోర్డు సభ్యులు రాజు కక్కెర్ల, శ్రీని దర్గుల, రవీందర్ గూడూరు తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ విజయవంతం కావడంలో ప్రాంతీయ సమన్వయకర్తలు ప్రసాద్ ఆకుల, ప్రదీప్ కట్టా, కృష్ణ మోహన్‌తోపాటు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ దర్గుల, విజయ్ కుందూరు, శ్రీకాంత్ గుడిపాటి, విలాస్ జంబుల, ఫైనాన్స్ చైర్ ప్రవీణ్ అలా విశేష కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటా ప్రెసిడెంట్-ఎలక్ట్ సతీష్ రెడ్డి డల్లాస్ నుండి వర్చువల్‌గా పాల్గొనగా, మాజీ ప్రెసిడెంట్ పరమేష్ భీంరెడ్డి, కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి తదితర ప్రముఖ నాయకులు స్వయంగా హాజరయ్యారు. ఈ కిక్‌ఆఫ్ ఈవెంట్‌లో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు శ్రీనివాస్ దర్గుల, రాజ్ కక్కెర్ల, ఫిలడెల్ఫియా రీజినల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ కోమటిరెడ్డి, రీజినల్ అడ్వైజర్ రమణ కోతతో పాటు స్థానిక సంస్థలైన HTA, TANA, మరియు మీరాా ప్రతినిధులు కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన స్పాన్సర్లు కిరణ్ గుడూర్ (జీనియస్ కిడ్స్), విక్రమ్ పచిచా, మరియు రాజ్ కాట్లకు ఆటా బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

# ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ కార్యక్రమాలు విజయవంతం

శ్రీ వాసవి సమాఖ్య ఐర్లాండ్ వారి ఆధ్వర్యంలో విశ్వరూపిణి, శ్రీమత్ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి, లలితా చండీ స్వరూపిణి అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాన్ని వైశాఖ శుద్ధ దశమి నాడు స్థానిక VHCCI ఆలయం నందు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి ప్రార్థనతో ప్రారంభించి, అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పుష్పాలతో అద్భుతంగా అలంకరించి, "జై జై వాసవి మాత" నినాదాల మధ్య పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రాజోపచార సేవ అయిన ఛత్ర సహిత పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

సనాతన ధర్మంలో గోపూజకు విశిష్టమైన స్థానం ఉండటంతో, ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా శాస్త్రోక్తంగా గోపూజను నిర్వహించారు. భక్తులు గోమాత మరియు దూడను దర్శించి పూజలు నిర్వహించి ఆశీర్వాదాలను పొందారు.

పిల్లలకు మన సంస్కృతిని పరిచయం చేయాలనే ఉద్దేశంతో చిన్నారులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర వేషభూషణలతో పాటు అష్టలక్ష్మి స్వరూపాలలో దర్శనమిచ్చి, లక్ష్మి తత్వాన్ని అందరికీ వివరించారు. ఈ సందర్భంగా జ్యోతి గోస్వామి నృత్య ప్రదర్శన, మహిళల భక్తి గానాలు, పిల్లలచే అన్నమాచార్య సంకీర్తనలు, ప్రస్తుత పరిస్థితులను అద్దంపట్టే విధంగా మన సంస్కృతిని సంప్రదాయాన్ని దైనందిన జీవితంలో ఎలా తీసుకోవాలనే అంశంపై చిన్నపిల్లల కార్యక్రమం, పిల్లలచే ఆలపించిన మంత్రపుష్పం వంటి సాంస్కృతిక మరియు దైవిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.





తరువాత వాసవి స్వరూపమైన కన్యకలతో శాస్త్రోక్తంగా కన్యపూజ నిర్వహించబడింది. అనంతరం దుర్గాసహిత వాసవి అమ్మవారి కుంకుమార్చన పూజలో దంపతులందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

కార్యక్రమం చివరలో అన్నప్రసాద వితరణ జరగగా, కార్యక్రమానికి సహకరించిన ఉభయదారులు మరియు వ్యాపార సంస్థల యజమానులందరికి పినాక శర్మ వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సేవాదళ సభ్యులను, ఉభయదారులను, హాజరైన సభ్యులందరినీ కార్యక్రమ నిర్వాహకులు అభినందించారు.

# విజయవంతంగా ఆస్టిన్ పాఠశాల ఆరవ వార్షికోత్సవ వేడుకలు



అంగరంగ వైభవంగా ఆస్టిన్ పాఠశాల ఆరవ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. తానా పాఠశాల విద్యార్థులు కలిసి బాల రామాయణం నాటకం ప్రదర్శించారు. పిల్లల ప్రత్యక్ష తెలుగు భాషా సంభాషణతో రామాయణ పాత్రలను చేయడం ఈ కార్యక్రమం యొక్క మరో ప్రత్యేకత. పాఠశాల పిల్లలు చేసిన అద్భుతమైన నటనకు అందరూ మంత్రముగ్ధులయ్యారు.
గౌరవ అతిథిగా సిటి మేయర్ జిమ్ గారు విచ్చేసి, పిల్లలను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వ గురుకులం అంకురం పాఠ్యపుస్తకాన్ని వ్యవస్థాపక సభ్యుడు రామ్ మారం విడుదల చేసి, పాఠశాల మరియు విశ్వ గురుకులం విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన నిహారిక భమిడిపాటి మరియు రితిక గంగబత్తిన వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అలాగే పూర్వ విద్యార్థులైన ద్విజేష్ గొంట్ల మరియు సమయ సిద్ధాంత పొట్లచెరువు ఈ సంవత్సరం విద్యార్థులకు బోధించడం అభినందనీయం. పాఠశాల కో–చైర్ రజని మారం మరియు ఉపాధ్యాయులు అనూష చిట్టూరి, ప్రతూష అట్లూరి, శ్వేత వెలగలేటి, రాజేష్ గంగబత్తిన, శ్రీదేవి కోట, మృదుల కొనంకి, వాసవి కల్వ మరియు విశ్వ గురుకులం ఉపాధ్యాయులు వంశీ భరద్వాజ్ ని తానా చైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్ మరియు తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి అభినందించారు. శ్రీనివాస్ లావు , శ్రీనివాస్ ఒరుగంటి, రాజా కసుకుర్తి , ఠాగూర్ మల్లినేనికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి..డా. నోరి దత్తాత్రేయుడు

ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి గా నియమించబడిన జయరాం కోమటి అమెరికాలో తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో చేస్తున్న కృషి ఎనలేనిదని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తెలిపారు. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో కోమటి జయరాం ఆత్మీయ సమావేశం నిర్వహించి సన్మానించారు. ఇందులో డా. నోరి దత్తాత్రేయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రవాసాంధ్రులు రాష్ట్రాభి వృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడం,మంచి ఆహారపు అలవాట్ల ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చు అన్నారు.





ఈ సందర్భంగా ఎన్టీఆర్, చంద్రబాబు తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పంచుకున్నారు.
కోమటి జయరాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గూగుల్ డాటా సెంటర్ వంటి ప్రముఖ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి అని అన్నారు. అనంతరం మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ పంపిన వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. డా. నోరి దత్తాత్రేయుడు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని రవి పొట్లూరి సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు,శ్రీధర్ అప్పసాని,రాధకృష్ణ మాల్పూరి,రంజిత్ కోమటి పాల్గొన్నారు.

# వివాహ బంధంలోకి హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా..బాయ్‌ఫ్రెండ్ అర్ష్ ఔలఖ్‌తో పెళ్లి



నానితో కలిసి 'కృష్ణగాడి వీరప్రేమగాథ' మూవీతో టాలీవుడ్‌కి పరిచయమైన హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా పెళ్లి చేసుకుంది. తన బాయ్‌ఫ్రెండ్ అర్ష్ ఔలఖ్‌తో మెహ్రీన్ ఫిర్జాదా వివాహం ఏప్రిల్ 26న జరిగింది. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఈ వేడుకకి అతికొద్ది మంది బంధుమిత్రులకు మాత్రమే ఆహ్వానం అందింది. దీంతో ప్రముఖ సినీ నటులు సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.
తెలుగులో కృష్ణగాడి వీర ప్రేమ గాథ' తర్వాత తెలుగులో శర్వానంద్‌తో 'మహానుభావుడు', రవితేజతో 'రాజా ది గ్రేట్', సాయిదుర్గా తేజ్‌తో 'జవాన్', గోపిచంద్‌తో 'పంత్', విజయ్ దేవరకొండతో 'నోటా', బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో 'నోటా'సినిమాలు చేసింది మెహ్రీన్. వరుణ్ తేజ్‌కి జోడిగా నటించిన 'ఖీ2' మూవీలో 'హాని ఈజ్ ది బెస్ట్ 'అంటూ పాపులర్ అయిన మెహ్రీన్‌కి మంచి పేరు తెచ్చిపెట్టింది. అయితే తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉన్న సమయంలోనే 2021లో రాజకీయ నాయకుడు భవ్యా భిష్ణోయ్‌తో మెహ్రీన్‌కి ఎంగేజ్‌మెంట్ జరిగింది. అయితే పెళ్లికి ముందే ఈ ఇద్దరూ మనస్పర్థలతో వేరుపడ్డారు. భవ్య భిష్ణోయ్‌తో ఎంగేజ్‌మెంట్ తర్వాత మెహ్రీన్‌కి పూర్తిగా అవకాశాలు తగ్గిపోయాయి. తెలుగులో చివరిగా 'ఖీ3' మూవీలో నటించిన మెహ్రీన్, ఆ తర్వాత అవకాశాలు దూరమయ్యాయి.



## 'విశ్వంభర' రిలీజ్ ఎప్పుడు ?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా నుంచి మేకర్స్ ఇటీవల ఓ కీలక అప్డేట్ ఇచ్చారు. నటి త్రిష పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రంలో ఆమె పోషిస్తున్న 'అవని' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న త్రిష లుక్‌ను రిలీజ్ చేస్తూ ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన పోస్టర్ అది. ఈ చిత్రం భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో రూపొందుతోన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. కాగా ఇటీవల ఈ చిత్రంలో సంగీతం విషయంలో మార్పు జరిగినట్లుగా వార్తలు వచ్చాయి. సాధారణంగా సీనియర్ హీరోల సినిమాలకు అనుభవజ్ఞులైన సంగీత దర్శకులనే ఎంచుకుంటారు. అలానే ఈ సినిమాకి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణిని ఎంచుకున్నారు. కానీ పాటల వరకే కీరవాణిని పరిమితం చేసి, కీలకమైన నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఒకే సినిమాకు ఇద్దరు భిన్నమైన శైలి కలిగిన సంగీత విద్వాంసులు పనిచేయడం అనేది ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ మార్పు



వెనుక మేకర్స్ ఒక ప్రత్యేకమైన సృజనాత్మక కోణాన్ని చూస్తున్నట్లు సమాచారం. విభిన్నమైన శైలిలో మెలోడీస్, గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇవ్వడంలో సిద్ధహస్తుడైన హరి గౌర టీమ్‌లోకి రావడం 'విశ్వంభర'కు మరో ప్లస్ పాయింట్‌గా మారింది. మెగాస్టార్ విజువల్ వండర్‌కు ఆయన ఇచ్చే నేపథ్య సంగీతం ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా సెకండాఫ్ మొత్తం గ్రాఫిక్స్‌పైనే ఆధారపడి ఉంటుందని, అందుకే నిర్మాణానికి సమయం పడుతోందని గతంలో చిరంజీవి స్వయంగా తెలిపారు. ఇది పిల్లలను, పెద్దలలోని పసివారిని ఆకట్టుకునే చక్కటి చందమామ కథలా ఉంటుందని ఆయన వివరించారు.

## డ్రాగన్ అంచనా పెంచేసిందా?

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ ఇప్పుడు పాన్ ఇండియా ట్రాక్ ను దాటి వెళుతోంది. ఆర్ఆర్ఆర్‌తో వెయ్యి కోట్ల రికార్డు తన ఖాతాలో ఉన్నప్పటికీ, అది మల్టీస్టారర్ కావడంతో సోలోగా ఆ మార్కును అందుకోవాలనేది నందమూరి అభిమానుల చిరకాల కోరిక. మొన్నటి 'దేవర'తో సోలోగా 500 కోట్ల మార్కును అలవోకగా దాటేసిన తారక్, ఇప్పుడు ప్రశాంత్ నీల్ 'డ్రాగన్'తో నేరుగా వెయ్యి కోట్ల క్లబ్‌పై కన్నేశారు. ప్రశాంత్ నీల్ లాంటి విజనరీ ఉన్న దర్శకుడితో పని చేస్తున్నప్పుడు టైమ్ గురించి ఆలోచించడం కంటే, ఆ పర్ఫెక్షన్‌ను ఎంజాయ్ చేయడమే మిన్న అని తారక్ నమ్ముతున్నారు. నీల్ ప్రతి ఫ్రేమ్‌ను చాలా గ్రాండ్‌గా, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో మలుస్తున్నారు. షూటింగ్‌లోనే తారక్ మునుపెన్నడూ చూడని హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను పూర్తి చేశారని సమాచారం. ప్రశాంత్ నీల్ తీసుకుంటున్న ఈ అదనపు సమయం, ఎన్టీఆర్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ విజువల్ వండర్‌ను సిద్ధం చేయడానికి ఉపయోగపడుతోంది. ఒక సోలో హీరోగా వెయ్యి కోట్ల మార్క్ అందుకోవడం అంటే అది మామూలు విషయం కాదు. దానికి తగినట్లుగానే ప్రశాంత్ నీల్ ఈ కథను పాన్ వరల్డ్ స్థాయిలో డిజైన్ చేశారు. 'డ్రాగన్' టీజర్ లేదా గ్లింప్స్, 'పెద్ది' సినిమా ప్రింట్స్‌కు అటాచ్ చేయ-బోతున్నట్లుగా తాజాగా ఇండస్ట్రీ వర్గాలలో టాక్ మొదలైంది. ఈ రెండు భారీ ప్రాజెక్టులను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. తారక్ పుట్టినరోజు సందర్భంగా మే 20, 2026న డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో రానున్న ఈ టీజర్, ఆ తర్వాత వెండితెరపై 'పెద్ది' సినిమాతో కలిసి ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాపైనే యంగ్ టైగర్ ఎన్టీఆర్ దృష్టి పెట్టారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ పాన్-ఇండియా మూవీలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 2027లో జూన్ 11న సినిమాను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## సమంత మా ఇంటి బంగారం

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ మా ఇంటి బంగారం పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చాలా కాలం తర్వాత సమంత పూర్తి స్థాయి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. అయితే తాజాగా ఈ సినిమా విడుదల విషయంలో కీలక మార్పు చోటుచేసుకుంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సమంత తన సొంత నిర్మాణ సంస్థపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. కుటుంబ నేపథ్యంలో సాగే కథతో పాటు యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఉండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో సమంత లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. సాధారణ గృహిణిలా కనిపిస్తూనే.. అవసరమైతే యాక్షన్ మోడ్‌లోకి వెళ్లే పవర్‌ఫుల్ మహిళ పాత్రలో ఆమె కనిపించనుందని స్పష్టమైంది. ముఖ్యంగా టీజర్‌లో చూపించిన యాక్షన్ సన్నివేశాలు అభిమానుల్లో సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. కొంతకాలంగా లేడీ ఓరియెంటెడ్ కథలపై దృష్టి పెట్టిన సమంత.. ఈ సినిమాతో మ-రోసారి తన నటనలో కొత్త కోణాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భావోద్వేగాలు, ఫ్యామిలీ డ్రామా, యాక్షన్ అంశాలను మేళవిస్తూ నందిని రెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. తాజా సమాచారం ప్రకారం.. మా ఇంటి బంగారం చిత్రాన్ని జూన్ 19న విడుదల చేయాలని నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.






# విలాసవంతమైన నివాసానికి చిరునామా 'త్రిదశ రైజ్'

హైదరాబాద్ లోని ఐటీ కారిడార్‌కు చేరువలో, ప్రకృతి ఒడిలో విలాసవంతమైన జీవనాన్ని కోరుకునే వారి కోసం నల్లగండ్లలో 'త్రిదశ రైజ్' ప్రాజెక్ట్ సిద్ధమవుతోంది. త్రిదశ రియల్టీ వెంచర్స్ చేపట్టిన ఈ భారీ ప్రాజెక్ట్, అత్యాధునిక వసతులతో కూడిన హై-రైజ్ అపార్ట్‌మెంట్‌లను అందిస్తోంది. నగర రద్దీకి దూరంగా, అన్ని సౌకర్యాల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో నివసించాలనుకునే వారికి 'త్రిదశ రైజ్' ఒక అద్భుతమైన ఎంపికగా నిలుస్తోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా ఎదుగుతున్న 'త్రిదశ రియల్టీ వెంచర్స్' వారు ఈ ప్రాజెక్టును చేపట్టారు. దశాబ్దాల కాలంగా భూమి కొనుగోలు మరియు అభివృద్ధి రంగంలో విశేష అనుభవం ఉన్న వసుధ గ్రూప్ నేపథ్యం నుండి ఈ సంస్థ ఉద్భవించింది. కేవలం నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, కొనుగోలుదారుల ఆశయాలకు విలువనిస్తూ 'జీవితాల్లో వెలుగులు నింపడం' అనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తోంది. సంస్థ వెనుక రియల్ ఎస్టేట్ మరియు వ్యాపార రంగంలో అపార అనుభవం ఉన్న నిపుణులు ఉన్నారు. ఈ సంస్థకు ఛైర్మన్‌గా, మోహన్ గురునాథ్: వైస్ ఛైర్మన్ మరియు సిఇఓగా కూడా వ్యవహరిస్తున్నారు. పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు, నిర్మాణంలో రాజీపడని ప్రమాణాలు. ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం. కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకుని గౌరవించడం. పర్యావరణహిత మరియు సామాజిక బాధ్యతతో కూడిన నిర్మాణాలు. కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడం వంటి ఆశయాలతో ఈ కంపెనీ తన ప్రాజెక్టులను చేపడుతోంది.

**Experience Centre:**

Plot No: 683/A, Near State Bank of India,
Nallagandla- Tellapur Road, Hyderabad.asa.in

మరిన్ని వివరాలకు www.tridasa.in

### ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు :

మొత్తం విస్తీర్ణం: 10.38 విశాల ప్రాంగణం, కేవలం 92 యూనిట్స్ / ఎకరా.

పరిమాణం: 1733 చదరపు అడుగుల నుండి 2751 చదరపు అడుగుల వరకు విస్తీర్ణం.

4BHK Starting From just Rs.2.26 cr

3 BHK Starting From just Rs.1.42 c

నిర్మాణ శైలి: మొత్తం 7 టవర్లు, ప్రతి టవర్ జిప్లస్ 17 అంతస్తులతో నిర్మితమవుతోంది.

ఫ్లాట్ల సంఖ్య: 952 అత్యుత్తమ నివాస యూనిట్లు.



### అత్యాధునిక సదుపాయాలు :


ఈ ప్రాజెక్ట్‌లో నివాసితుల కోసం 55,000 చదరపు అడుగుల భారీ క్లబ్‌హౌస్‌ను, ఇందులో స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్నాసియం మరియు యోగా డెక్ ఏర్పాటు చేస్తున్నారు.

ఇండోర్ బ్యాడ్మింటన్, స్క్వాష్ కోర్టులు మరియు మల్టీపర్పస్ హాల్స్.

పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, మినీ థియేటర్.

ప్రతి ఫ్లాట్‌కు ఇవి ఛార్జింగ్ సదుపాయం మరియు 100% పవర్ బ్యాకప్.

వాస్తు ప్రకారం డిజైన్ చేసిన విశాలమైన గదులు మరియు వెంటిలేషన్.



### అనుకూలమైన ప్రదేశం :

నల్లగండ్ల-తెల్లాపూర్ రోడ్డులో ఉన్న ఈ ప్రాజెక్ట్ ప్రధాన ప్రాంతాలకు అతి చేరువలో ఉంది:

గచ్చిబౌలి - ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్: 15 నిమిషాల ప్రయాణం.

లింగంపల్లి రైల్వే స్టేషన్: కేవలం 10 నిమిషాల దూరం.

ఔటర్ రింగ్ రోడ్డుకు సులభంగా చేరుకునే సదుపాయం.

సమీపంలో సిటిజన్స్ హాస్పిటల్, ప్రముఖ అంతర్జాతీయ పాఠశాలలు మరియు షాపింగ్ మాల్స్ కలవు.




LAKESCAPE™
Building Permission No: 4802/GHMC/SLP/2022-BP
TG RERA Registration No: P02400005724
rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Where Everyday Living
Expands Beyond Your Home.
Outdoor Fitness Zone
Basketball Court
Grand Clubhouse
1 Lakh Sq. Ft. - G+11 Floors
Children's Play Area
Indoor Swimming Pool
47 Floors of Bliss
3 & 3.5 BHK Luxury Homes
1,909 - 2,416 Sq. Ft.
₹1.7 Cr* Onwards
T&C APPLY*
Enquire For More:
+91 9115 8888 44
Kondapur, Hyderabad
Next to Chirec International School
Scan for Website


Skyline
BUILDING PERMISSION NO. IIC/0582/2022
RERA NO. P02400005946
www.rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Ascending Above The Rest
6,250 - 11,999 Sq. Ft.
₹8.5 CR* Onwards
T&C APPLY*
Scan for Website
1 Sky Villa Per Floor
59 Floors
13 Ft. Ceiling Height
Enquire For More:
+91 9115 8888 33
Financial District, Hyderabad
A rare blend of calm surroundings and city convenience